రుణాలు తీసుకోవడం గగనమే

రిజర్వు బ్యాంక్ కొత్త నిబంధనలతో సామాన్యులకు తప్పని ఇబ్బందులు

న్యూఢిల్లీ, జనవరి 4: సామాన్యులకు రిజర్వు బ్యాంక్ గట్టిషాకిచ్చింది. ఒకేసారి పలు బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు తీసుకోవాలనుకునేవారికి సెంట్రల్ బ్యాంక్ పరిమితులు విధించింది. బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేస్తుండటంపై గతంలో ఆందోళన వ్యక్తంచేసిన సెంట్రల్ బ్యాంక్..వీరికి ముకుతాడువేయడానికి ఏకంగా నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. దీంతో ఈ నూతన సంవత్సరంలో తక్కువ వ్యవధిలో పలు బ్యాంకుల్లో ఎక్కువ సంఖ్యల్లో రుణాలు తీసుకోవడం ఇక కుదరకపోవచ్చు. ఈ నూతన నిబంధనలతో ఒకేసారి పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం అంత సులభం కాదు. పలువురు ఖాతాదారులు తమ సంపాదనకు మించి రుణాలు తీసుకుంటున్నారని, తిరిగి చెల్లింపులు జరపడంలో విఫలంకావడంతో బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు పెరగడానికి ఇవే కారణమని గుర్తించిన ఆర్బీఐ, వీటికి చెక్ పెడుతూ నూతన మార్గదర్శకాలను రూపొందించి విడుదల చేసింది.

ఇదీ సంగతి

బ్యాంకులు తమ రుణ రికార్డులను ప్రతి పదిహేను రోజులకోసారి నివేదించాల్సి ఉండటమే ఇందుకు కారణం. గతంలో ఈ గడువు నెలరోజులుగా ఉండేది. రికార్డులు తరుచూ అప్‌డేట్ అవుతుండటం వల్ల రుణాలు తీసుకునేవారి విషయంలో ఎక్కువ తనిఖీలు జరిగే అవకాశాలుంటాయి. తద్వారా ఒకేసారి పలుచోట్ల రుణాలు తీసుకునేందుకు అవకాశం లేకపోవచ్చు. వ్యక్తిగత రుణాలు తీసుకొని ఎగ్గొట్టే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో బ్యాంకులను ఇప్పటికే హెచ్చరించిన ఆర్బీఐ..ఈ రుణాల మంజూరుకు చెక్‌పెట్టింది. గతేడాది ఆగస్టులోనే ఈ మార్గదర్శకాలను విడుదల చేసినప్పటికీ, జనవరి 1, 2025 నుంచి అమలులోకి తేవాలని స్పష్టంచేసింది. ప్రస్తుతం ఈ కఠిన నిబంధనలు అమలులోకి రావడంతో రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నది. వేరువేరు రుణాలకు సంబంధించి ఈఎంఐలు, ప్రతినెలలో వేర్వేరు తేదీల్లో చెల్లింపులు జరుపుతుంటారు..నెల రోజులకోసారి ఆర్థిక సంస్థలు తమ రుణ సమచారాన్ని వెల్లడించడం వల్ల, బకాయిలు తిరిగి చెల్లింపులు లేదా ఎగవేతల సమాచారాన్ని అందించడానికి 40 రోజుల వరకు సమయం అవుతున్నది...ఈ నూతన మార్గదర్శకాలతో 15 రోజుల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉండటంతో ఈ ఆలస్యాలు భారీగా తగ్గనున్నాయని విశ్లేషకులు వెల్లడించారు. పలు బ్యాంకులు రుణాల మంజూరుపై ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి గతంలోనే ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలతో రుణాల తీసుకోకుండా అడ్డుకట్టవేయవచ్చునని చెప్పారు.

ఆకట్టుకున్న హోండా

న్యూఢిల్లీ, జనవరి 4: ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా రాణించింది. గతేడాది మొత్తానికి 58,01,498 యూనిట్ల వాహనాలను విక్రయించింది. అంతక్రితం ఏడాది అమ్ముడైన వాహనాలతో పోలిస్తే ఇది 32 శాతం అధికమని పేర్కొంది. వీటిలో దేశీయంగా 52,92,976 యూనిట్లను విక్రయించగా, 5,08,522 యూనిట్లను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. గత నెలలో 3,08,083 యూనిట్ల వాహన అమ్మకాలు జరిపింది. వీటిలో 2,70,919 యూనిట్లను దేశీయంగా, 37,164 యూనిట్లను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది.

ఏథర్ నుంచి నయా స్కూటర్లు

- ప్రారంభ ధర రూ.1.3 లక్షలు

బెంగళూరు, జనవరి 4: ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఏథర్..మరో రెండు మాడళ్లను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 2025 ఏథర్ 450 పేరుతో విడుదల చేసిన ఈ స్కూటర్లు రెండు రకాల్లో లభించనున్నాయి. వీటిలో ఏథర్ 450 ఎస్ మాడల్ ధర రూ.1,29,999 కాగా, 2.9 కిలోవాట్లా బ్యాటరీ కలిగిన 450 ఎక్స్ మాడల్ రూ.1,46,999, 3.7 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన 450 ఎక్స్ మాడల్ విలువ రూ.1,56,999,450 అపెక్స్ మాడల్ ధర రూ.1,99,999 గా నిర్ణయించింది. ఈ ధరలు బెంగళూరు షోరూంనకు సంబంధించినవి. సింగిల్ చార్జింగ్‌తో 105 కిలోమీటర్ల నుంచి 161 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ రిటైల్ అవుట్‌లెట్లలో ఈ స్కూటర్ల కోసం బుకింగ్ చేసుకోవచ్చునని సూచించింది. ఈ స్కూటర్లపై ఎనిమిదేండ్లు లేదా 80 కిలోమీటర్ల వరకు వ్యారెంటీ కల్పిస్తున్నది.

హైదరాబాద్‌లో స్టాండర్డ్ గ్లాస్ మరో యూనిట్

- రూ.130 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ

హైదరాబాద్, జనవరి 4: రాష్ర్టానికి చెందిన ప్రత్యేక ఇంజినీరింగ్ పరికరాల తయారీ సంస్థ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్..హైదరాబాద్‌లో మరో ప్లాంట్‌ను నెలకొల్పబోతున్నది. ఇప్పటికే నగరం చుట్టు తొమ్మిది యూనిట్లు ఉండగా, రూ.130 కోట్ల పెట్టుబడితో పదో యూనిట్‌ను నెలకొల్పబోతున్నట్లు, వచ్చే ఏడాదిన్నరలోగా ఈ యూనిట్ అందుబాటులోకి రాబోతున్నట్లు కంపెనీ చైర్మన్ నాగేశ్వర్ రావు తెలిపారు. నగరానికి సమీపంలోని జిన్నారం వద్ద 36 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయతలపెట్టిన ఈ యూనిట్‌లో ఆయిల్-గ్యాస్, పెట్రోకెమికల్స్, వంటనూనెలకు సంబంధించి రియక్టర్లను తయారు చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థ చేతిలో రూ.450 కోట్ల విలువైన ఆర్డర్లు ఉన్నాయని, వీటిని వచ్చే ఏడాదిలోగా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. దేశీయంగా రియక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సరికొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు, వీటిని దేశవ్యాప్తంగా సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.540 కోట్లుగా ఉన్న టర్నోవర్, ప్రతియేటా రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని, ఇదే క్రమంలో వచ్చే ఐదేండ్లలో రూ.4 వేల కోట్ల టర్నోవర్ చేరుకునే అవకాశాలున్నాయన్నారు.

సోమవారం నుంచి ఐపీవో..

వచ్చే సోమవారం నుంచి ఐపీవోకి రాబోతున్నట్లు సంస్థ ప్రకటించింది. షేరు ధరల శ్రేణిని రూ.133 నుంచి రూ.140గా నిర్ణయించింది. రూ.10 ముఖ విలువ కలిగిన 1.42 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించనుండటంతో రూ.400 కోట్ల వరకు నిధులు సమకూరవచ్చునని తెలిపింది. ఈ నెల 6న ప్రారంభంకానున్న ఐపీవో 8న ముగియనున్నది. ఇన్వెస్టర్లు కనిసంగా 107 ఈక్విటీ షేర్లను బిడ్డింగ్ చేయాల్సివుంటుంది. ఇలా సేకరించిన నిధులను రుణాలను తిరిగి చెల్లింపులు జరపడానికి, వ్యాపార విస్తరణకోసం వినియోగించనున్నది.

స్మార్ట్‌సిటీపై ప్రభుత్వం శీతకన్ను

భూములు సిద్ధంగా ఉన్నా పడని ముందడుగు

హైదరాబాద్, జనవరి 4(నమస్తే తెలంగాణ): జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం మీనమేశాలు లెక్కిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీ ప్రాజెక్టును మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టడానికి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ముందుకురావడం లేదు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే దీనికి అవసరమైన భూసేకరణ చేసినప్పటికీ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీకి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంలో విఫలమవుతున్నారు. ఎన్ఐసీడీపీ కింద కేంద్రం గతేడాది ఆగస్టులో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీనీ ప్రాజెక్టును మంజూరు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్-నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా మంజూరైన ఈ స్మార్ట్‌సిటీ మొదటి దశలో రూ. 2,361 కోట్లతో 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుతో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు, 1.74 లక్షల ఉద్యోగాలు లభించనున్నాయని అంచనా. ఆటోమొబైల్, రవాణా, ఎలక్ట్రికల్ విడిభాగాలు, మెటల్స్-నాన్ మెటాలిక్ మినరల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణలో భాగంగా ప్లగ్ అండ్ ప్లే, వాక్ టూ వర్క్ విధానంలో ఈ స్మార్ట్‌సిటీలను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్దేశించింది. అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు సమతుల అభివృద్ధికి ఇది తోడ్పాటును అందించే అవకాశముంది. పీఎం గతిశక్తి నిబంధనల ప్రకారం ఇండస్ట్రియల్ ఇకోసిస్టం, స్కిల్డ్ వర్క్‌ఫోర్స్‌తో, విద్యా, వైద్య సదుపాయాలు, రవాణా వ్యవస్థతో కూడిన సమీకృత అభివృద్ధి, మంచి నీరు, విద్యుత్, గ్యాస్, టెలికం, రోడ్లు, రైలు, ఎయిర్ పోర్టు తదితరవాటి కనెక్టివిటీ, పర్యావరణానికి హాని కలుగని విధంగా వీటిని తీర్చిదిద్దాల్సివుంది.

కేసీఆర్ హయాంలోనే భూసేకరణ..

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జహీరాబాద్, న్యాలకల్, ఝరాసంఘం మండలాల పరిధిలో సుమారు 13,500 ఎకరాల్లో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్-జహీరాబాద్(నిమ్జ్) కోసం సేకరించాలని నిర్ణయించగా, అందులో 10 వేల ఎకరాల భూసేకరణ పూర్తయింది. దీనికి పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. ప్రస్తుతం కేంద్రం మంజూరు చేసిన ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ కూడా ఈ ప్రాంతంలోనే ఉంది. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, ఝరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. మొత్తం రెండు దశల్లో, దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు విస్తరించే విధంగా ప్రతిపాదనలున్నాయి. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్(ఎన్ఐసీడీఐటీ) ఫ్రేమ్ వర్క్‌లో భాగంగా.. 3,245 ఎకరాల్లో మొదటి దశలో పనులు ప్రారంభించాల్సి ఉంది.

అనుకూలతలున్నా పడని ముందడుగు..

ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ పూణె-మచిలీపట్నం జాతీయ రహదారికి(ఎన్‌హెచ్-65)కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతోపాటుగా నిజాంపేట్-బీదర్ రాష్ట్ర రహదారి(ఎస్‌హెచ్-16), జహీరాబాద్-బీదర్ రాష్ట్ర రహదారి(ఎస్‌హెచ్-14) సమీపంలోనే ఉన్నది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు కేవలం 65 కిలోమీటర్లు, ప్రతిపాదిత రీజనల్ రింగ్‌రోడ్డుకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ పూర్తయితే సుమారు 1.74 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు పన్నుల రూపంలో ప్రభుత్వానికాదాయం సమకూరే అవకాశాలున్నాయి. అయినా ప్రభుత్వం దీనిపై ఉదాశీన వైఖరి ప్రదర్శిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీకి అవసరమైన పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికావర్గాలు చెబుతున్నాయి. ఇది ఎప్పటికి సాకారమవుతుందో వేచి చూడాల్సిందే.

ముతావలీ కమిటీ రద్దు

వక్ఫ్ బోర్డు ప్రొసీడింగ్స్ చెల్లవని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని దారుల్ షిఫాలో ఇబాదత్ ఖానాకు చెందిన ముతావలీ కమిటీకి ఏడుగురు సభ్యులను నామినేట్ చేస్తూ 2023 జూన్ 6న రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఇచ్చిన ప్రొసీడింగ్స్ చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ కమిటీ సభ్యుల నియామకాలను రద్దు చేస్తూ.. ఇబాదత్ నిర్వహణ బాధ్యతలను వక్ఫ్ బోర్డే స్వయంగా చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసింది. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మేనేజింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, షియా ఇమామియాఇసారి కమ్యూనిటీలోని అక్బరి, ఉసూలి తెగలకు ఆ కమిటీలో సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించింది. అప్పుడే ఈ వివాదం శాశ్వతంగా పరిష్కారమవుతుందని పేర్కొన్నది. ఈ మేరకు జస్టిస్ నగేశ్ భీమపాక ఇటీవల తీర్పు వెలువరించారు.

నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

- రూ.50 వేలతో రెండు పూచీకత్తుల సమర్పణ
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జనవరి 4 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఇటీవల తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతిచెందిన కేసులో టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ నాంపల్లిలోని 9వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో శుక్రవారం ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో శనివారం మధ్యాహ్నం దాదాపు 3 గంటల సమయంలో కోర్టుకు చేరుకుని, రూ.50 వేల చొప్పున ఇద్దరి పూచీకత్తులను సమర్పించారు. అల్లు అర్జున్ సంతకం చేసిన పర్సనల్ బాండ్‌ను ఆయన తరపు న్యాయవాది అశోక్‌రెడ్డి కోర్టుకు సమర్పించారు. అనంతరం అల్లు అర్జున్ కోర్టులో సంతకం చేసి తిరిగి వెళ్లిపోయారు. ఆయన రాక సందర్భంగా నాంపల్లి కోర్టుల ప్రాంగణంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

చికిత్స విధానాన్ని వివరిస్తున్న డాక్టర్ ఓరుగంటి సాయి సతీశ్

గుండె దడ.. ఉండదిక

- 2డీ, 3డీ మ్యాపింగ్‌తో నిమ్స్‌లో చికిత్స
- రేడియో ఫ్రీక్వెన్సీ క్యాథటర్ అబ్లేషన్‌తో శాశ్వత పరిష్కారం
- జీవితాంతం మందులు వేసుకోవాల్సిన అవసరం ఉండదు
- సీనియర్ కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సాయి సతీశ్

ఖైరతాబాద్, జనవరి 4: గుండెలో అలజడి.. భయం.. దడ.. ఇది ప్రతి మనిషిలో కనిపించే లక్షణం. అయితే తరచూ దడ వస్తే మాత్రం అది గుండె సమస్యగా పరిగణించాలని వైద్యులు చెప్తున్నారు. ఆ సమస్య ఒక్కోసారి ప్రాణాంతకం కావచ్చని అంటున్నారు. వైద్య రంగంలో ఆధునిక చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత అనేక రుగ్మతలకు శాశ్వత పరిష్కారాలు లభిస్తున్నాయి. ముఖ్యంగా గుండె దడకు శాశ్వతమైన చికిత్సను నిమ్స్ వైద్యులు అందుబాటులోకి తెచ్చారు. 2డీ, 3డీ మ్యాపింగ్‌తో రేడియో ఫ్రీక్వెన్సి క్యాథటర్ అబ్లేషన్ చికిత్సలతో గుండె దడకు ఇకపై మందులు వాడాల్సిన అవసరం ఉండదని నిమ్స్ సీనియర్ కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఓరుగంటి సాయి సతీశ్ తెలిపారు. నిమ్స్ బోర్డు రూమ్‌లో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఈ ఆధునిక చికిత్స వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హేమంత్, డాక్టర్ సూరజ్, డాక్టర్ అమర్‌నాథ్, డాక్టర్ త్యాగు, డాక్టర్ అజయ్, డాక్టర్ సమద్, డాక్టర్ పురుషోత్తం, ప్రజా సంబంధాల అధికారి సత్యగౌడ్ పాల్గొన్నారు.

గుండె దడ ఎందుకు వస్తుంది

గుండె దడకు వయస్సుతో సంబంధం ఉండదు. చిన్న వయస్సు నుంచి వృద్ధుల వరకు ఈ సమస్యతో బాధపడుతున్నారు. అధికంగా గుండె దడ వల్ల రక్తపోటు తగ్గి ఆయాసం రావడం, చెమటలు పట్టడం, కళ్లు తిరగడం లాంటి లక్షణాలు ఉంటాయి. వైద్య పరిభాషలో సుప్రవెంట్రిక్యులర్ టాకి కార్డియా (ఎస్‌వీటీ) అంటారు. ఇది నిమిషాల నుంచి గంటల తరబడి ఉంటుంది. గుండె కొట్టుకోవడానికి విద్యుత్ తరంగాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. దాని ప్రసారంలో హెచ్చుతగ్గుల వల్ల, పుట్టుకతో వచ్చే సమస్యల వల్ల ఇది సంభవిస్తుంది. దీనిని డబ్ల్యూబీఎస్ సిండ్రోమ్ అంటారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే హార్ట్ ఫెయిల్యూర్‌కు దారి తీస్తుందని చెప్తున్నారు. అయితే వైద్యరంగంలో దీనికి అనేక మందులు ఉన్నాయి. జీవితాంతం వాడాల్సి ఉంటుంది. కాని ఆ మందుల వల్ల దుష్ప్రభావాలే ఎక్కువగా ఉంటాయి.

ఆర్ఎఫ్ఏ చికిత్సతో శాశ్వత పరిష్కారం

నిమ్స్ దవాఖానలో అందుబాటులోకి వచ్చిన 2డీ, 3డీ మ్యాపింగ్ టెక్నాలజీ ద్వారా ఈ సమస్యను క్షేత్రస్థాయిలో తెలుసుకోవచ్చు. ప్రత్యేకమైన క్యాథటర్‌లను గుండెలోకి పంపించి 2డీ, 3డీ మ్యాపింగ్ ద్వారా సమస్యను తెలుసుకొని రేడియో ఫ్రీక్వెన్సీ క్యాథటర్ అబ్లేషన్ చికిత్స ద్వారా అధిక విద్యుత్ ప్రసారాన్ని నిలిపివేసి సాధారణ స్థితికి తీసుకురావచ్చు. 2డీ మ్యాపింగ్‌కు గంట, 3డీ మ్యాపింగ్‌కు రెండు గంటల సమయం పడుతుంది. ఇప్పటివరకు 109 మందికి విజయవంతంగా చికిత్స అందించారు. చికిత్స పూర్తయిన తర్వాత గుండె దడ కోసం రోగి మందులు వేసుకోవాల్సిన అవసరం ఉండదని డాక్టర్ సాయి సతీశ్ తెలిపారు.

ఆరోగ్యశ్రీలో ఉచిత చికిత్స

ప్రైవేట్ దవాఖానల్లో ఇలాంటి చికిత్స విధానాలకు రూ.5 లక్షలకు పైగా ఖర్చయ్యే అవకాశం ఉంది. నిమ్స్‌లో కేవలం రూ.50వేల నుంచి రూ.లక్ష లోపు అవుతుందని, ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఉచితంగా, సీఎంఆర్ఎఫ్, ఆర్టీసీ, సింగరేణి కాలరీస్, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్, దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులకు రాయితీలు వర్తిస్తాయని తెలిపారు.

గుండె సమస్యలకు పోస్ట్ కొవిడ్ కూడా కారణమే

గుండె సంబంధిత సమస్యలకు కాఫీ, టీ, మద్యం, అనారోగ్యకరమైన జీవనశైలి, అధిక రక్తపోటు, మధుమేహం కారణం. కొందరికి వంశపార్యంపరంగా కూడా వస్తున్నాయి. గత మూడు సంవత్సరాలలో పోస్ట్ కొవిడ్ కూడా గుండె సమస్యలకు దారి తీస్తున్నది. కొవిడ్ వైరస్ ప్రభావం గుండె కణజాలంపై పడటం వల్ల తరచూ గుండెపోటు, గుండె దడ, ఇతర సమస్యలు వస్తున్నాయి. ప్రతి వెయ్యి మందిలో ఐదారు మందికి గుండె సమస్యలు వస్తున్నాయి. నిమ్స్ దవాఖానలో ప్రైవేట్‌కు దీటుగా ఆధునిక చికిత్సలు అందిస్తున్నాం. 2డీ, 3డీ మ్యాపింగ్ ద్వారా రేడియో ఫ్రీక్వెన్సీ క్యాథటర్ అబ్లేషన్ చికిత్స విధానం తెలుగు రాష్ర్టాల్లోని ప్రభుత్వ వైద్యశాలల్లో ఒక్క నిమ్స్ దవాఖానలోనే అందుబాటులో ఉంది.

- సీనియర్ కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఓరుగంటి సాయి సతీశ్

MYTHRI విమల్ ఏ/సి - బాలానగర్ | MYTHRI మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | MYTHRI జగదాంబ ఏ/సి - ఘట్‌కేసర్

దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్; SVC శ్రీలక్ష్మీ ఏ/సి - కర్మన్‌ఘాట్; శ్రీకృష్ణ 70 ఏ/సి - ఉప్పల్; శాంతి 70 - నారాయణగూడ; భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ ఏ/సి - కూకట్‌పల్లి
అర్జున్ ఏ/సి - కూకట్‌పల్లి; తాక్కూరి - ఇ.సి.ఐ.ఎల్; SVC శివశక్తి ఏ/సి - కాప్రా; గోకుల్ ఏ/సి - ఎర్రగడ్డ; సాయిరామ్ - మల్కాజ్‌గిరి; అలంకార్ - లంగర్‌హౌస్; ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
సంపూర్ణ - వనస్థలిపురం; రంగ ఏ/సి - జీడిమెట్ల; నర్తకి ఏ/సి - అల్వాల్; SVC సంగీత ఏ/సి - ఆర్.సి.పురం; సాయిరంగ - మియాపూర్; విజేత ఏ/సి - బోరబండ; రామకృష్ణ 35 ఏ/సి - అబిడ్స్
BR హైటెక్ - మాదాపూర్; VLS శ్రీదేవి - చిలకలగూడ; శ్రీరమణ 35 - అంబర్‌పేట్; జ్యోతి ఏ/సి - ఆర్.సి.పురం; ముకుంద్ ఏ/సి - మేడ్చల్; తారకరామ ఏ/సి - కాచిగూడ; ఆరాధన ఏ/సి - తార్నాక
సెన్సేషన్ - ఖైరతాబాద్; స్వప్న 35 - కాటేదాన్; సాయిపూజ - సూరారం; గణేష్ ఏ/సి - శంషాబాద్; శ్రీప్రేమ ఏ/సి - తుక్కుగూడ; సంతోష్ ఏ/సి - ఇబ్రహీంపట్నం; లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్; PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట; PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్; PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి; PVR గలేరియా - పంజాగుట్ట; PVR పివిఆర్ - ఎర్రమంజిల్; PVR పివిఆర్ - మూసారంబాగ్; PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి; PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి; PVR PRISM మాల్ - గచ్చిబౌలి; INOX ఐనాక్స్ - బంజారాహిల్స్; INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ; INOX ఎం.పి.మాల్ - కాచిగూడ; INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ; INOX అశోక ఏ/సి - వై.జంక్షన్; మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్; మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్; రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి; లక్ష్మినరసింహ - మియాపూర్; Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి; Cinépolis CCPL - మల్కాజ్‌గిరి; Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్; Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్; Cinépolis సుధ ఏ/సి - శాలిబండ; Cinépolis టిఎస్ఆర్ ఏ/సి - కొంపల్లి; AMR ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్; MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్; MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి; ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్; ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి; ఎఎఎ - అమీర్‌పేట్; AMB ఎఎంబి - గచ్చిబౌలి; GPR జిపిఆర్ - కూకట్‌పల్లి; ASIAN శివగంగ ఏ/సి - గడ్డిన్నారం
ASIAN షా కాంప్లెక్స్ ఏ/సి - చింతల్; ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్; ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా; సినీప్లానెట్ - కొంపల్లి; విజయలక్ష్మీ - ఎల్‌బినగర్; సినీమార్ట్ - ఆర్.సి.పురం; TIVOLI టివోలి - సికింద్రాబాద్; అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల; జెపి ఏ/సి - చందానగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

సంధ్య 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.40,2.20,6.00,9.45
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI రాజధాని 70 ఎంఎం ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.40,6.20,10.00

SVC సంగీత ఏ/సి - ఆర్.సి.పురం; SVC ఈశ్వర్ ఏ/సి - అత్తాపూర్; SVC శ్రీలక్ష్మీ ఏ/సి - కర్మన్‌ఘాట్; SVC శివశక్తి ఏ/సి - కాప్రా; SVC గోకుల్ ఏ/సి - ఎర్రగడ్డ; శ్రీరాములు - మూసాపేట్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి; తారకరామ - కాచిగూడ; ప్రశాంత్ 70 - సికింద్రాబాద్; విశ్వనాథ్ ఏ/సి - కూకట్‌పల్లి; మల్లికార్జున - కూకట్‌పల్లి; ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
సెన్సేషన్ ఏ/సి - ఖైరతాబాద్; సుష్మ 70 ఏ/సి - వనస్థలిపురం; భుజంగ 70 ఏ/సి - జీడిమెట్ల; వైజయంతి ఏ/సి - నాచారం; సూపర్ 70 ఏ/సి - బాలాపూర్; రాజ్యలక్ష్మి 70 ఏ/సి - ఉప్పల్
నర్తకి 70 ఏ/సి - అల్వాల్; ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్; ASIAN షా కాంప్లెక్స్ - చింతల్; లక్ష్మీకళ - మూసాపేట్; గణేష్ 70 ఏ/సి - శంషాబాద్; ఏషియన్ ముకుంద్ - మేడ్చల్

వరంగల్ జిల్లా: రాధిక ఏ/సి - వరంగల్; రామ్ 70 ఏ/సి - వరంగల్; పివిఆర్‌యస్2 - వరంగల్; ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ; అమృత ఏ/సి - హన్మకొండ; MYTHRI లక్ష్మీ - మహబూబాబాద్; SVC దేవి ఏ/సి - జనగాం; జయ డీలక్స్ - పరకాల; శాంతి 70 ఏ/సి - మర్రిపెడ; బాలాజీ ఏ/సి - ములుగు; సూర్యకళామందిర్ - నెక్కొండ
ఖమ్మం జిల్లా: MYTHRI కెపియస్(ఆదిత్య) - ఖమ్మం; శ్రీతిరుమల ఏ/సి - ఖమ్మం; SVC పూర్ణ ఏ/సి - కొత్తగూడెం; ఉదయ్ భాస్కర్ - భద్రాచలం; కళాంజలి ఏ/సి - ఇల్లందు; శాంతి ఏ/సి - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూర్; సాయిబాలాజీ - సత్తుపల్లి; బాలాజీ ఏ/సి - దుమ్ముపేట్; లక్ష్మిశ్రీనివాస ఏ/సి - మధిర; లక్ష్మిశ్రీనివాస - అశ్వారావుపేట్; వెంకట్రామ ఏ/సి - తాల్లాడ; సాయిబాలాజీ - నేలకొండపల్లి; శ్రీదుర్గ ఏ/సి - బోనకల్
కరీంనగర్ జిల్లా: MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్; SVC ప్రతిమా - కరీంనగర్; ముక్తా2శ్రీనివాస - కరీంనగర్; ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్; MYTHRI రాజేష్ - గోదావరిఖని; శ్రీరామ ఏ/సి - సుల్తానాబాద్; యస్ఆర్ సినిమాని - మంథని; శ్రీనివాస ఏ/సి - జగిత్యాల; సాయికృష్ణ ఏ/సి - మెట్‌పల్లి
నటరాజ్ ఏ/సి - హుజూరాబాద్; విమల్ 70 ఏ/సి - సిరిసిల్ల; మురళి డీలక్స్ - జమ్మికుంట; సంగీత ఏ/సి - పెద్దపల్లి; శివరామకృష్ణ - వేములవాడ; లక్ష్మి 70 ఏ/సి - కోరుట్ల
నిజామాబాద్ జిల్లా: SVC విజయ - నిజామాబాద్; ఉషాప్రసాద్ ఏ/సి - నిజామాబాద్; పివిఆర్ వేణు - నిజామాబాద్; పివిఆర్ జెఆర్ ఏ/సి - ఆర్మూర్; ప్రియ 70 ఏ/సి - కామారెడ్డి; మహేశ్వరి - బాన్సువాడ; వెంకటేశ్వర ఏ/సి - బోధన్
మహబూబ్‌నగర్ జిల్లా: ఎవిడి ఏ/సి - మహబూబ్‌నగర్; MYTHRI శ్రీనివాస - వనపర్తి; అశోక ఏ/సి - కల్వకుర్తి
MYTHRI మనోహర్ - నారాయణపేట్; SVC రామకృష్ణ - షాద్‌నగర్; SVC వెంకటేశ్వర - గద్వాల్; పరమేశ్వరి ఏ/సి - కొత్తకోట; శ్రీమాధవ్ ఏ/సి - ఐజ; రవి ఏ/సి - నాగర్‌కర్నూల్; సాయిరాం ఏ/సి- అచ్చంపేట్
నల్గొండ జిల్లా: MYTHRI వెంకటేశ్వర - నల్గొండ; ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ; ఏషియన్ శ్రీనివాస - కోదాడ; నవ్య ఏ/సి - సూర్యాపేట్; ఏషియన్ తిరుమల - సూర్యాపేట్; వెంకటేశ్వర ఏ/సి - నకిరేకల్; వసుంధర ఏ/సి - భువనగిరి; శ్రీనివాస ఏ/సి - హుజూర్‌నగర్; వెంకటేశ్వర ఏ/సి - వలిగొండ
ఆదిలాబాద్ జిల్లా: మహేశ్వరి ఏ/సి - ఆదిలాబాద్; వెంకటేశ్వర - మంచిర్యాల; SVC జెమిని - మంచిర్యాల; నారాయణ ఏ/సి - నిర్మల్; బాలాజీ ఏ/సి - బెల్లంపల్లి; వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
మెదక్ జిల్లా: సినీమ్యాక్స్ 70 ఏ/సి - మెదక్; రుక్మిణి 70 ఏ/సి - సంగారెడ్డి; ఏషియన్ బాలాజీ - సిద్దిపేట్; మోహన్ ఏ/సి - జహీరాబాద్; జ్యోతి ఏ/సి - సదాశివపేట్
రంగారెడ్డి జిల్లా: SVC తిరుమల - తాండూర్; సినీమ్యాక్స్ - వికారాబాద్; వెంకటేశ్వర ఏ/సి - చెవేళ్ళ

హిందీ వెర్షన్ (సింగిల్ స్క్రీన్స్)
రామకృష్ణ 70 ఎంఎం ఏ/సి - అబిడ్స్; మెట్రో 70 ఎంఎం ఏ/సి - బహదూర్‌పుర

తెలుగు & హిందీ వెర్షన్ (మల్టీప్లెక్స్)
PVR ఆర్.కె - బంజారాహిల్స్; PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట; PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్; PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి; PVR గలేరియా - పంజాగుట్ట; PVR పివిఆర్ - ఎర్రమంజిల్; PVR పివిఆర్ - మూసారంబాగ్; PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి; PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి; PVR PRISM మాల్ - గచ్చిబౌలి; INOX ఐనాక్స్ - బంజారాహిల్స్; INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ; INOX ఎం.పి.మాల్ - కాచిగూడ; INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ; INOX అశోక ఏ/సి - వై.జంక్షన్; మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్; మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్; రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి; లక్ష్మినరసింహ - మియాపూర్; Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి; Cinépolis CCPL - మల్కాజ్‌గిరి; Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్; Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్; Cinépolis సుధ ఏ/సి - శాలిబండ; Cinépolis టిఎస్ఆర్ ఏ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి; MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్; MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్; MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి; ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్; ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి; ఎఎఎ - అమీర్‌పేట్; AMB ఎఎంబి - గచ్చిబౌలి; GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్; ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా; సినీప్లానెట్ - కొంపల్లి; విజయలక్ష్మీ - ఎల్‌బినగర్; సినీమార్ట్ - ఆర్.సి.పురం; TIVOLI టివోలి - సికింద్రాబాద్; అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల; జెపి ఏ/సి - చందానగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP